

నందిగామలో పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్



దాజి కమలేష్ పటేల్ రచించిన పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

- కన్హా శాంతివనం ఆధ్యాత్మిక కేంద్రం
- కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

నందిగామ, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని కాపాడుకోవడానికి విరివిగా చెట్లను నాటి పరిరక్షించాలని, ఈ విషయంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ చేస్తున్న కృషి మరువలేనిదని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ అన్నారు. నందిగామ మండలపరిధిలోని కన్హా శాంతివనంలో రామచంద్రమిషన్ హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ గ్లోబల్ అధ్యక్షుడు, గురూజీ కమలేష్ పటేల్ జన్మదిన వేడుకలను కన్హాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తోపాటు భూపేందర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రామచంద్రమిషన్ గురూజీ పద్మభూషణ్ అవార్డు గ్రహీత కమలేష్ డి పటేల్ రచించిన ది హార్ట్‌ఫుల్‌నెస్ వే వాల్యూమ్ 2, కంప్లీట్ వర్క్స్ ఆఫ్ రామ్‌చంద్ర వాల్యూమ్ 7, ఫ్రమ్ దాజి విత్ లవ్, డిజైనింగ్ డెస్టినీ పుస్తకాలను కమలేష్ పటేల్‌తో కలసి విడుదల చేశారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ భారతీయ యోగాసన విధానాలు ప్రకృతితో అనుసంధానమై ఉన్నాయని, మన ఆయుర్వేదం కూడా పంచభూతాలతో ముడిపడి ఉందన్నారు. యోగ, ధ్యానం ద్వారా ఏకత్వాన్ని పొందుతామని, ధ్యానం అనేది శాంతికి మార్గమని అన్నారు.

రామ్‌నాథ్ కోవింద్ మాట్లాడుతూ హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ గురువులు చారీజీ, దాజీ కమలేష్ పటేల్‌తో తనకున్న అనుబంధాన్ని దైవానుగ్రహంగా భావిస్తున్నానని తెలిపారు. జీవించి ఉన్న గురువులు మనకు దైవానికి మధ్య వారధులని, వారి మార్గదర్శకత్వంలో పనిచేయాలని సూచించారు. గురూజీ కమలేష్ పటేల్‌తో కలసి పలు ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్నిచ్చిందన్నారు. అనంతరం ధ్యానమందిరంలో ధ్యానం చేసి కన్హా శాంతివనం ఆవరణలో వన్ మిలియన్ మొక్కను నాటారు. కార్యక్రమానికి దేశవిదేశాల 35 వేల మంది అభ్యాసకులు హాజరయ్యారు.



వేదికపై సీఎం రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, తదితరులు

భవిష్యత్ అంతా

ఫ్యూచర్ సిటీదే..

నెలలో మూడు రోజులు ఇక్కడికే వస్తా..

- సమస్యలుంటే పరిష్కరించుకుందాం
- రైతులకు అండగా ఉంటాం
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి
- ఎఫ్‌సీడీఏ భవనం.. గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు-1 కు శంకుస్థాపన

మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు-1కు ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో కొత్తూరు గేటు వద్ద భారీ గజమాలతో సీఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీలోనే భవిష్యత్ అంతా ఉందని, రైతులెవరూ ఆందోళన చెంద వద్దని, సమస్యలుంటే పరిష్కరించి ఆదుకుంటామని రేవంత్ భరోసా ఇచ్చారు.

ఇబ్రహీంపట్నం / కందుకూరు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): "భవిష్యత్ అంతా ఫ్యూచర్ సిటీదే.. వచ్చే ఏడాది డిసెంబరు నాటికి భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం పూర్తవుతుంది. నెలలో మూడు రోజులు ఇక్కడకే వస్తా. కార్యక్రమాలు ఇక్కడ నుంచే నిర్వహిస్తానని" ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు-1కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... రైతులెవరూ కోర్టుకెక్కవద్దని, ఏమైనా చిన్నచిన్న సమస్యలుంటే ఇక్కడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కేఎల్లార్ అందుబాటులో ఉంటారని, ప్రభుత్వ పరంగా చేయాల్సిన సాయం చేస్తామని సీఎం భరోసా ఇచ్చారు. అంతేగాక ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక, కలెక్టర్ నారాయణరెడ్డిలను కలిసి సమస్యలను

మిగతా 7వ పేజీలో...



ఎఫ్‌సీడీఏ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, భట్టి, శ్రీధర్‌బాబు

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ/ కొత్తూర్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని, ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం నందిగామ మండల కేంద్రంలో హెచ్ఎండీఏ నిధులు సుమారు రూ.2 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఉన్నత పాఠశాల భవనానికి స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అదేవిధంగా రూ.5కోట్లతో పాత జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులకు నందిగామ మండలకేంద్రంలో స్థానిక నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్‌గౌడ్, జంగ నర్సింలు, పసుల బుచ్చయ్య, కొమ్ము క్రిష్ణ, కుమార్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, కావలి క్రిష్ణ, సత్తయ్య, నర్సింలు, హరినాథ్ రెడ్డి, క్రిష్ణారెడ్డి, రవీందర్, శేఖర్, శ్రీశైలం, శివ, సాములయ్య, నవాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూర్-షాద్‌నగర్‌కు సెంట్రల్ లైటింగ్

కొత్తూర్ పారిశ్రామికవాడ ముఖద్వారం పాత జాతీయ రహదారి నుంచి షాద్‌నగర్ వరకు పూర్తిస్థాయిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. రూ.5కోట్లతో ఏర్పాటు చేయబోతున్న సెంట్రల్ లైటింగ్ పనులను పారిశ్రామికవాడ ముఖద్వారం వద్ద ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎం.శివశంకర్‌గౌడ్, జె.సుదర్శన్‌గౌడ్, జెనిగె జగన్, హరినాథ్‌రెడ్డి, దయానంద్ గుప్త, రాందాస్‌నాయక్, చిల్కమర్రి నర్సింహ్మ పాల్గొన్నారు.

జోరు వానలతో ఆగమాగం



పలుగుట్టలో బంతిపూల తోటలో వర్షం నీరు

- నీరుపడుతున్న పంటలు
- ఆందోళన చెందుతున్న రైతన్నలు

చేవెళ్ల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : నెల రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో చేతికొచ్చిన పంటలు దెబ్బతింటున్నాయి. చేవెళ్ల డివిజన్‌లోని చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ తదితర మండలాల్లో రైతులు పత్తి, మొక్కజొన్నతోపాటు కూరగాయ పంటలు సాగు చేశారు. అయితే ఇటీవల ఎడతెరిపిలేకుండా భారీ వర్షాలు కురుస్తుండటంతో పంట పొలాల్లో వర్షం నీరు నిలిచిపోయింది. పత్తి పంట నీరుపట్టి చెట్లు ఎర్రబడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయ పంటలు సైతం పొలంలో పాడైపోతున్నాయని వాపోతున్నారు. అలాగే రోజూ వాన కురుస్తుండటంతో పూల తోటల్లో నీరు నిలిచి పాడవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నవరాత్రులతోపాటు దీపావళికి పూలు కోసేందుకు సిద్ధంగా ఉన్నాయి. వర్షాల కారణంగా పూలు రాలిపోతున్నాయని రైతులు బోరుమంటున్నారు. వానలు ఇలాగే పడితే తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు.



ఇబ్రహీంపల్లిలో పత్తి చేనులో నిలిచిన వర్షం నీరు

మహాచండీ దేవి అలంకారంలో..

మహేశ్వరం శ్రీ రాజరాజేశ్వరాలయంలో దసరా శరన్నవరాత్రోత్సలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఏడవ రోజైన ఆదివారం మహాచండీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, మహాచండీహోమం, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్, మోదిని రాఖేష్, నరేష్, శంకర్, తిరుపతయ్య, సాయిలు, శ్రీశైలం, సువర్ణ ఆలయ ఈవో మురళీకృష్ణ, పూజారులు వీరేశం, రాజు పాల్గొన్నారు.

మహేశ్వరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి)



అసంపూర్తిగా ఎన్నేళ్లు?

- ఆమనగల్లులో వ్యవసాయ శాఖ కార్యాలయం నిర్మాణం పూర్తి చేసేదెన్నడో..!
- వసతుల్లేక ఇబ్బందులు పడుతున్న అధికారులు, రైతులు



అసంపూర్తిగా వ్యవసాయ శాఖ అదనపు గది నిర్మాణం

ఆమనగల్లు, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లులోని వ్యవసాయ శాఖ కార్యాలయ అదనపు గది నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. పనులను పూర్తి చేయించేందుకు ఎవరూ చొరవచూపడం లేదు. ఆమనగల్లు వ్యవసాయ శాఖ కార్యాలయానికి సరిపడా గదుల్లేక గతంలో రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు ఇబ్బంది పడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధుల ఒత్తిడితో 17ఏళ్ల క్రితం గది నిర్మాణానికి ప్రభుత్వం రూ.2లక్షలు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ స్లాబ్ వేశాడు. తర్వాత పనులు నిలిచిపోయాయి. అసంపూర్తి భవనం వినియోగంలోకి రాలేదు. ప్రస్తుతం ఏవో, ఏడీఏ కార్యాలయాలు రెండు చిన్న గదుల్లో కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని భవన నిర్మాణాన్ని పూర్తిచేయించాలని స్థానికులు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



అదనపు గదుల అసంపూర్తి పనులు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలి. ఇందుకు ఎమ్మెల్యే చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించాలి. ఏడీఏ కార్యాలయానికి మరోచోట భవనాన్ని నిర్మించాలి. సరైన భవనం లేక కార్యాలయానికి వచ్చే రైతులు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు మంజూరు చేయాలి.

- లక్ష్మణ్, ఆమనగల్లు

ప్రభుత్వానికి నివేదించాం



ఆమనగల్లు వ్యవసాయ శాఖ కార్యాలయం అదనపు గదుల నిర్మాణానికి, నిలిచిపోయిన పనుల పూర్తికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదించాం. మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. ప్రస్తుతం ఒకే చోట ఏడీఏ, ఏవో కార్యాలయాలు నిర్వహిస్తున్నాం. అదనపు గది నిర్మాణం పూర్తయితే ఇబ్బందులు తొలగుతాయి.

- పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఏవో, ఆమనగల్లు

అలైన్‌మెంట్ మార్పు కోసం

న్యాయ పోరాటం

సీఎం సొంత ప్రయోజనాల కోసమే అలైన్‌మెంట్ల మార్పు

- రైతులకు అండగా బీఆర్ఎస్
- రైతుల ఉసురు తీస్తున్న కాంగ్రెస్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆమనగల్లు, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): కడ్తాల మండల కేంద్రం మీదుగా ఏర్పాటు చేస్తున్న 765 హైటెన్షన్ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్‌ను మార్చే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ప్రభుత్వంపై న్యాయ పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న హైటెన్షన్ లైన్ పనులను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కడ్తాల మండల కేంద్రాన్ని అనుసరించి పంట పొలాల మీదుగా ఏర్పాటు చేస్తున్న 765 కేవీ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్ ను మార్చాలని కోరుతూ భూనిర్వాసితులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆదివారం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్‌పర్సన్ రజనిసాయిచంద్‌లతో కలిసి కేటీఆర్ సందర్శించారు. దీక్షలో కూర్చున్న రైతులకు

మిగతా 8వ పేజీలో...



కడ్తాలలో దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న కేటీఆర్

మా గ్రామానికి రోడ్డు వేయండి..



షాబాద్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి షాబాద్ మండల పరిధిలోని మీరాపూర్ గ్రామం రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. మీరాపూర్ గ్రామంలో దర్గా ఉండడం వలన ప్రతీరోజు భక్తులు వస్తుంటారు. మీరాపూర్ గ్రామానికి చేరుకోవాలంటే ఇదే దారిలో రావాలి. వర్షానికి రోడ్డు వాలా దెబ్బ తినడంతో గ్రామస్తులు, భక్తుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఐదేళ్లుగా సరైన రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి బీటీ రోడ్డు వేయించాలని కోరుతున్నారు.

పెన్షనర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి

7

టవర్ల పనులు నిలిపే వరకూ పోరాటం

21వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

పొలం బాట బురదమయం


బురదమయంగా ఇందూరు గ్రామం నుంచి పెద్దేముల్ తండాకు వెళ్లే దారి


పానాది బురదలో దిగబడిన ట్రాక్టర్(ఫైల్)

- దారిలోనే ఇరుక్కుపోతున్న ట్రాక్టర్లు
- వ్యవసాయ పనులకు వెళ్లలేని దుస్థితి
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు

పెద్దేముల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): పొలాలకు వెళ్లే రైతులకు పానాది బాట ఇబ్బందిగా మారింది. చిన్నపాటి వర్షానికే రోడ్డంతా బురదమయంగా మారుతోంది. కాలినడక కష్టంగా మారింది. ట్రాక్టర్లు సైతం ఆ బాటన ముందుకు కదలలేకపోతున్నాయి. పెద్దేముల్ మండలం ఇందూరుకు చెందిన రైతులకు పెద్దేముల్ తండాకు వెళ్లే దారిలో పొలాలు ఉన్నాయి. తండాకు వెళ్లేదారి పానాది కావడంతో దానిని ఎవరూ పట్టించుకోవడం లేదు. పానాది బాట మొత్తం నల్లమట్టితో ఉండడంతో చిన్నపాటి వర్షం పడినా బురదగా మారుతోంది. బురదలో నుంచి నడవలేని పరిస్థితి ఏర్పడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందూరు నుంచి పెద్దేముల్‌తండా రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు అప్పట్లో సర్వే చేశారు. దీంతో గ్రామస్తులు రోడ్డువేస్తారని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే నేటికీ రోడ్డు పనులు ప్రారంభించలేదు. ఇటీవలి భారీ వర్షాలకు ఈ పానాది మొత్తం బురదగా మారింది. పొలం పనులకు వెళ్లే రైతులకు కష్టతరమవుతోంది. ఈ పానాదిలో నడిచే వీలు లేక పొలం పనులకు కూలీలు సైతం రావడంలేదని రైతులు వాపోతున్నారు. ట్రాక్టర్లతో పనులు చేసుకుందామన్నా అవి బురదలో దిగబడుతున్నాయి. ఇటీవల ఈ బాటలో వెళ్తూ మట్టిలో దిగబడిన ట్రాక్టర్లను వారం రోజులుగా బయటకు తీయలేని పరిస్థితి నెలకొంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కూలీలు రావడం లేదు



పొలాలకు దారి మొత్తం బురదగా మారింది. దీంతో పనికి పిలిస్తే కూలీలు ఎవరూ రావడంలేదు. కూలీలను ట్రాక్టర్‌తో అయినా పొలానికి తీసుకుపోదానుకుంటే బురదలో కూరుకుపోతున్నాయి. తీయడానికి వీలుకాక ట్రాక్టర్‌ను వారం రోజులుగా అలాగే వదిలేశాం.

- తుర్కని అంజిలప్ప, ఇందూరు

పొలాలకు వెళ్లే దారిని బాగుచేయాలి



ఇందూరు నుంచి పెద్దేముల్‌తండా దారి పూర్తిగా బురదగా మారింది. నల్ల మట్టి కావడంతో ఈ వర్షాలకు పానాదిలో మొత్తం నీళ్లు, బురదే. ఇక్కడ వ్యవసాయం చేసుకునే వీలులేకుండా ఉంది. పాలకులు స్పందించి ఈరోడ్డును బాగుచేయించాలి.

-బాల్‌రాజ్, ఇందూరు

మాదారంలో ఘనంగా బొడ్రాయి పండుగ

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి):ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, మాదారంలో ఆదివారం బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బొడ్రాయికి పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ యాదగిరి, నాయకులు రవి, లక్ష్మారెడ్డి, మంకయ్య, శ్రీనివాస్ గౌడ్, జగన్‌మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


బొడ్రాయి ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

తల్లి, ముగ్గురు పిల్లల అదృశ్యం


బిడ్డతో అంజమ్మ

దుద్యాల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): తల్లి, ముగ్గురు పిల్లలు అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. దుద్యాల ఎస్సై యాదగిరి తెలిపిన వివరాల మేరకు.. దుద్యాలకు చెందిన శివగారి అంజమ్మ, భర్త శేఖర్ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కృష్ణకుమార్, సాయితేజ, తేజశ్రీ ముగ్గురు సంతానం. కూతురు తేజశ్రీ అనారోగ్యం కారణంగా ఈ నెల 24న అంజమ్మ ముగ్గురు పిల్లలతో కలిసి కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి వెళ్లింది. ఆసుపత్రికి వెళ్లిన ఆమె, ముగ్గురు పిల్లలు సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లి ఉండొచ్చని భర్త శేఖర్ భావించాడు. మరుసటి రోజు శేఖర్ ఆమె ఆచూకీ కోసం ప్రయత్నం చేశాడు. తల్లిదండ్రుల వద్ద, బంధువుల వద్ద వెళ్లలేదని తెలుసుకొని ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెట్టినాడు కర్మాగారానికి వేసిన

రైల్వే బ్రిడ్జి పిల్లర్లు పెంచాలి

- నీటి నిల్వతో దెబ్బతింటున్న పంటలు
- గూడ్స్ ఆపి నిరసన తెలిపిన యువకులు


గూడ్స్ రైలును ఆపి పట్టాలపై నిరసన తెలుపుతున్న యువకులు

తాండూరు రూరల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): తాండూరు మండలం సంగెంకలాన్‌లోగల చెట్టినాడు రైల్వే బ్రిడ్జి కింద నీటి నిల్వతో తమ పంటలు దెబ్బతింటున్నాయని గ్రామ దళిత యువకులు నిరసనకు దిగారు. ఆదివారం కర్మాగార రైల్వే ట్రాక్‌పై గూడ్స్ రైలును ఆపి నిరసన వ్యక్తం చేశారు. రైల్వే బ్రిడ్జి వద్ద మూడు గళ్ల(ఖానాలు) ఉండటంతో దిడ్డివాగు వర్షం నీరు కిందికి పారకుండా గ్రామ ఎస్సీ కాలనీ వరద నీటితో నిండుతోందని వారు వాపోయారు. సర్వే నంబర్-81లో పంటలన్నీ దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఎస్సీ కాలనీ పూర్తిగా నీటిలో మునుగుతుందని, దీంతో కాలనీ వాసులంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పలుమార్లు యాజమాన్యం దృష్టికి తెచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం మూడు పిల్లర్లు హైట్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. 13పిల్లర్లు వేసి బ్రిడ్జి నిర్మించాల్సి ఉండగా, కేవలం 3పిల్లర్లు మాత్రమే వేయడంతో తమ కాలనీ మొత్తం నీటిలో మునిగిపోతుందని ఎస్సీ కాలనీ వాసులు వాపోతున్నారు. అటు పంటలు మునగడం, ఇటు ఎస్సీ కాలనీ ఇళ్లల్లోకి నీరు రావడంతో ఇంట్లో ఉన్న వస్తువులన్నీ నానిపోతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా చెట్టినాడు యాజమాన్యం రైల్వే ట్రాక్ బ్రిడ్జి పిల్లర్లను పెంచాలన్నారు. లేకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం


ఆమనగల్లులో ప్రజలకు అభివాదం చేస్తున్న కేటీఆర్

ఆమనగల్లు/కడ్తాల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కడ్తాల, ఆమనగల్లు మండల కేంద్రాల్లో ఘన స్వాగతం లభించింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఆదివారం నిర్వహించిన జనగర్జన సభకు వెళ్తున్న కేటీఆర్‌కు ఆయా చోట్ల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికారు. కడ్తాలలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కంబాల పరమేశ్‌లు స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఆమనగల్లు పట్టణానికి వాహనాల కాన్వాయ్‌తో ర్యాలీగా చేరుకున్న కేటీఆర్ హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి రాజీవ్ చౌక్‌వద్ద ప్రజలకు అభివాదం చేశారు. పార్టీ శ్రేణులు కేటీఆర్‌కు కరచాలనం ఇచ్చేందుకు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా నాయకులు సత్కరించారు. కేటీఆర్ నాయకులు, కార్యకర్తలను పలకరించి ఉత్సాహపరిచారు. అనంతరం భారీ వాహనాల కాన్వాయ్‌తో అచ్చంపేట బయలు దేరి వెళ్లారు. జిల్లా, మండల నాయకులు ఉప్పల వెంకటేశ్, పోనుగోటి అర్జున్ రావు, సీఎల్ శ్రీనివాస్ యాదవ్, పత్యనాయక్, గంప శ్రీను, కడారి రామకృష్ణ, లచ్చిరామ్ నాయక్, వీరయ్య, అంజి, రమేశ్, మహేశ్, గండికోట శంకర్, సయ్యద్ ఖలీల్, తదితరులు ఉన్నారు.


కడ్తాలలో కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న జైపాల్‌యాదవ్, గోలి, జీఎల్ఎన్‌రెడ్డి

ఆర్టీసీ బస్సు-బొలెరో ఢీ

- కండక్టర్‌తో పాటు పలువురికి గాయాలు


ధ్వంసమైన వాహనాలు



కేశంపేట, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు, బొలెరో వాహనం ఢీకొన్న ప్రమాదంలో కండక్టర్‌తో పాటు ఇరువురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై కేశంపేట సీఐ నరహరి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహేశ్వరం ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ఆదివారం ఉదయం మిడ్జిల్ మండలం రాణిపేట నుంచి అఫ్జల్‌గంజ్‌కు ఉదయం బయల్దేరింది. పాటిగడ్డ సమీపంలో కొత్తపేట నుంచి కేశంపేటకు వెళ్తున్న బొలెరో ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. దీంతో బస్సు అద్దాలు పగిలిపోయాయి. బొలెరో ధ్వంసమైంది. కండక్టర్ రాజు తలకు గాయమైంది. అలాగే బస్సు ప్రయాణికులు ఐదుగురికి, బొలెరో డ్రైవర్ శివకు గాయాలయ్యాయి. కాగా వారిని 108 అంబులెన్స్‌లో షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. కండక్టర్ ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

భూ నిర్వాసితులను ఆదుకోవాలి

- రాజీవ్ రహదారిపై బైటాయించి నిరసన

శామీర్‌పేట, సెప్టెంబరు28(ఆంధ్రజ్యోతి):అభివృద్ధి పనులకు భూములు కోల్పోతున్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రైవేట్ మార్కెట్ ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని నిర్వాసితుల సంఘం జేఏసీ చైర్మన్ సతీష్‌గుప్తా, డి-బ్లాక్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాసుల ఈశ్వర్‌గౌడ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తూంకుంటలో భూ బాధితులతో కలిసి వారు రాజీవ్ రహదారిపై బైటాయించారు. తూంకుంటలో మెట్రోకారిడార్ విస్తరణకు షాపులు, భూములు పోతున్నాయని, అలాంటి వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భూమి పోతే జీవనోపాధి లేక రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు వెడల్పును 200ఫీట్ల నుంచి 120ఫీట్లకు తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దయాసాగర్, నరేందర్ గౌడ్, సోనారామ్, దిలీప్ బర్మా, భూనిర్వాసితులు పాల్గొన్నారు.


రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేస్తున్న నిర్వాసితులు

అలుగు పారిన హస్నాబాద్ చెరువు

- చెరువు వద్ద కాలకేయ ప్రభాకర్ సందడి


అలుగు వద్ద సెల్ఫీ దిగుతున్న ప్రభాకర్

దుద్యాల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని హస్నాబాద్ పెద్ద చెరువు భారీ వర్షాలతో అలుగు పారుతోంది. మూడేళ్ల తర్వాత అలుగు పారడంతో హస్నాబాద్, పరిసర గ్రామాల ప్రజలు అక్కడికొచ్చి సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. స్వగ్రామానికి వచ్చిన బాహుబలి చిత్రంలో కాలకేయ పాత్రలో నటించిన ప్రభాకర్ అలుగు వద్ద పర్యాటకులతో కాలక్షేపం చేశారు. ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో చెరువు అలుగు పారినప్పుడు స్నేహితులతో కలిసి ఆనందంగా గడిపేవారమన్నారు. ప్రభాకర్‌తో ప్రజలు సెల్ఫీలు దిగారు. హస్నాబాద్ గౌడ్స్ కాలనీలో దుర్గమాతను ప్రభాకర్ కుటుంబ సభ్యులు దర్శించుకొని పూజలు నిర్వహించారు.

గోవింద నామస్మరణతో మార్మోగిన చేవెళ్ల



చేవెళ్ల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): గోవింద నామస్మరణతో చేవెళ్లలోని లక్ష్మీవేంకటేశ్వరాలయం మార్మోగింది. దసరా బ్రహ్మోత్సవాల్లో భాగంగా లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి 7గంటలకు వేంకటేశ్వర స్వామివారి రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. వేడుకలను తిలకించేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకుని కోలాటాం ఆడారు. కార్యక్రమంలో ధర్మకర్త దేవుని వామనాచార్యులు, అర్చకులు అనంతం, వాసు, శ్రీపాద్, కన్నా, వైభవ్, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరుడి కల్యాణోత్సవం


ఆలయ సంచికను ఆవిష్కరిస్తున్న అతిథులు

వికారాబాద్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): వికారాబాద్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ రజతోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం కల్యాణోత్సవం అనంతరం సాయంత్రం స్వామివారిని తెప్పపై ఊరేగించారు. శనివారం రాత్రి ఆలయ చరిత్ర సంచికను ప్రముఖులు విశ్వనాథం, సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డిలు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మకర్త లక్ష్మీనారాయణ వారిని సత్కరించారు.



మోత్యానాయక్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ, నాయకులు

సేవలతోనే సమాజంలో కీర్తి

కడ్తాల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): సేవలను బట్టే ప్రజా నాయకులకు సమాజంలో కీర్తి, ప్రజల్లో గౌరవం లభిస్తాయని పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహలు అన్నారు. మైసిగండిలో ఆదివారం కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు, గిరిజన నేత, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దేపావత్ మోత్యానాయక్ ప్రథమ వర్ధంతి నిర్వహించారు. మోత్యా కుమారులు అనిల్‌నాయక్, విజయ్‌నాయక్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాల నేతలు పాల్గొన్నారు. మోత్యానాయక్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. గిరిజనుల శ్రేయస్సుకు ఎంతో కృషిచేశారని నాయకులు కొనియాడారు. మోత్యానాయక్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, మాజీ సర్పంచ్‌లు తులసీరామ్‌నాయక్, శేఖర్‌గౌడ్, లస్కర్‌నాయక్, బస్సి, హరి, శంకర్, శివ, కృష్ణ, బీమా, శ్రీను, గోపి, పంతూనాయక్, భాస్కర్, జవహర్‌లాల్, హీరాసింగ్, కిషన్, రెడ్యానాయక్, రాందాస్, అమ్మనాయక్, బిచ్యా, లక్ష్మణ్, పంతూ, అద్దాల రాములు, మహేందర్, మోత్యానాయక్ పాల్గొన్నారు.

42శాతం రిజర్వేషన్లు ఓ డ్రామా..

- ఇచ్చినట్టే ఇచ్చి అడ్డుకునే కుట్ర
- రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్



రిజర్వేషన్‌లపై కోర్టుకు వెళ్లిన మాధవరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డితో ఉన్న ఫొటోను చూపుతున్న శుభప్రద్‌పటేల్

తాండూరు, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ జీవోను విడుదల చేసి మరో చేతితో అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ అన్నారు. ఆదివారం తాండూరులో విలేకరులతో మాట్లాడారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత లేదని, జీవోలే ఫైనల్ అని చెబుతున్న పాలకులు ప్రజలను మోసం చేయడమేనన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన సన్నిహితుడైన రెడ్డి జన జాగృతి అధ్యక్షుడు మాధవరెడ్డితో బీసీ రిజర్వేషన్ల చెల్లవని కోర్టులో కేసు వేయించాడని ఆరోపించారు. జీవోలను కోర్టు కొట్టేస్తుందని తెలిసే ఆడిన డ్రామా అని అన్నారు. పార్లమెంటులో చట్టం చేయనిదే బీసీలకు నిజర్వేషన్లు ఎలా వర్తింపజేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ఆ పార్టీ మోసాలపై 'కాంగ్రెస్ బాకీల కార్డు' అనే నినాదంతో త్వరలో ఇంటింటికి వెళ్తామని చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు భాను, నరేష్‌గౌడ్, సిద్ధికి, శ్రీధర్, మనోహర్ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ నర్సయ్య

మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొత్తూర్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌స్పెక్టర్ గోపిశెట్టి నర్సయ్య సూచించారు. మండల పరిధి కొడిచర్ల, కొడిచర్లతండా, జేపీ దర్గాలో శాంతి భద్రతలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. యువత డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలన్నారు. దసరా వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. జేపీ దర్గాను దర్శించుకునేందుకు కుల, మతాలకు అతీతంగా ప్రజలు తరలివస్తుంటారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్పించొద్దన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ నర్సయ్యను మాజీ ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి సన్మానించారు. ఎస్సై గోపాలకృష్ణ, కొడిచర్ల మాజీ ఎంపీటీసీ బి.రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నర్సింహ, యాదయ్య, జంగయ్య, నవీన్, శ్రీకాంత్, గణేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్త్ సెంటర్‌ను సందర్శించిన స్వీడన్ దేశస్థులు

కడ్తాల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ చేస్తున్న కృషి అభినందనీయమని స్వీడన్ దేశస్థులు జాన్ బుచ్ అండర్సన్, డాక్టర్ ఒయకాన్ పీటర్, లయన్స్‌క్లబ్ హైదరాబాద్ ఈస్ట్ అధ్యక్షుడు సీతారావు, కార్యదర్శి నరసింహన్ అన్నారు. కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి సీజీఆర్ ఎర్త్ సెంటర్‌ను ఆదివారం వారు సందర్శించారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ వ్యవస్థాపకులు కొర్పోలు లక్ష్మారెడ్డితో కలిసి స్థానిక వీరాంజనేయస్వామి జ్ఞానసరస్వతి క్షేత్రంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు సంస్థ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను, మొక్కల పెంపకాన్ని వారు కొనియాడారు. కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మహిళా కళాశాల అధ్యాపకురాలు ప్రియాకుమారి, సాత్విక, విజయలక్ష్మి, లీల, రాజుగౌడ్, రజనీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.



సీజీఆర్ ఫౌండర్ లక్ష్మారెడ్డితో స్వీడన్ వాసులు

గ్రూప్2 ఉద్యోగాలకు ముగ్గురి ఎంపిక



రాఘవేందర్



చంద్రకాంత్



రమేశ్

కులకచర్ల/శంకర్‌పల్లి/ధారూరు, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): గ్రూప్2 ఉద్యోగ నియామకాల్లో ఉమ్మడి జిల్లాలో ముగ్గురు అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. కులకచర్ల మండలం తిర్మలాపూర్ వాసి బల్ల రాఘవేందర్‌గౌడ్ డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యాడు. అతడు చౌదర్‌పల్లి జీహెచ్‌ఎం బల్ల రవీందర్‌గౌడ్-విద్యావతిల కుమారుడు. దోమ ప్రభుత్వ పాఠశాలలో చదివి టెన్త్‌లో ఉమ్మడి జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించాడు. ఐఐటీ రాజస్థాన్‌లో పూర్తి చేశాడు. కేరళలో కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తూ గ్రూప్2 పరీక్ష రాసి ఉద్యోగం సాధించాడు. అలాగే శంకర్‌పల్లి మండలం కొత్తపల్లికి చెందిన ఒగ్గు చంద్రకాంత్ గ్రూప్2 పరీక్షలో రాష్ట్రంలో 27వ ర్యాంకు సాధించి డిప్యూటీ తహసీల్దార్‌గా సెలక్ట్ అయ్యాడు. చంద్రకాంత్ ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంప్రభుత్వ కళాశాలలో లెక్చరర్. గతంలో అతడు గ్రూప్4లో సెలక్టై చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేశారు. గ్రూప్3లో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించి పోస్టల్ శాఖ ఉద్యోగంలో కొన్ని నెలలు పనిచేశారు. చంద్రకాంత్ తల్లిదండ్రులు వినోద, విఠలయ్య వ్యవసాయం చేసి పిల్లలను చదివించారు. చంద్రకాంత్ అన్న శ్రీకాంత్ గచ్చిబౌలిలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ధారూరు మండలం రాంపూర్‌తండాకు చెందిన ఎన్.రమేశ్ గ్రూప్-2లో ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగం సాధించాడు. రమేశ్ చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. ఇద్దరు అన్నలు అతడిని చదివించారు. అతడు బీటెక్ చేసి 2018లో కానిస్టేబుల్ సాధించాడు. గ్రూప్-4 పరీక్షల్లో మున్సిపల్ వార్డు ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. ప్రస్తుతం వికారాబాద్ మున్సిపల్‌లో కార్యాలయంలో పనిచేస్తున్నాడు. తాజాగా గ్రూప్-2 ఫలితాల్లో ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం సాధించాడు. రమేశ్‌ను తండా మాజీ సర్పంచ్ పాండునాయక్, స్థానికులు అభినందించారు.



సీఎం రేవంత్‌రెడ్డి నుంచి నియామకపత్రం అందుకుంటున్న క్రాంతి

గ్రూప్1 సాధించిన తాండూరు వాసి

తాండూరు: తాండూరుకు చెందిన న్యాయవాది గోపాల్, ప్రభుత్వ టీచర్ బాలమణి దంపతులు కుమారుడు క్రాంతి గ్రూప్1, గ్రూప్2 పరీక్షలు రాశారు. ఈ రెండు విభాగాల్లోనూ ఉద్యోగాలు సాధించాడు. గ్రూప్1లో ఎంపీడీవో జాబ్‌నె ఎంపిక చేసుకున్నాడు. క్రాంతి శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నాడు.

భవిష్యత్ అంతా ఫ్యూచర్ సిటీదే..



ఫ్యూచర్ సిటీ నమూనాపై వివరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

(ఐదో పేజీ తరువాయి)

పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రపంచంలోనే ఫ్యూచర్ సిటీ గొప్ప నగరంగా రూపుదిద్దుకోనుందని, దిగ్గజ సంస్థలు కూడా ఇక్కడకు రానున్నాయని అన్నారు. పదెకరాల విస్తీర్ణంలో సింగరేణి గ్లోబల్ కార్పొరేట్ కార్యాలయాన్ని ఇక్కడ నిర్మించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుల నేతృత్వంలో ఇది రూపుదిద్దుకోనుందన్నారు.

అద్భుతమైన నగరంగా..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ అద్భుతమైన నగరంగా ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకోనుందని, భవిష్యత్ అంతా ఈ సిటీ చుట్టే తిరుగుతుందేమోనన్న భావన కలుగుతుందన్నారు. ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుతమైన రోడ్లు, మధ్యలో మెట్రో రైలు రానుందని, దేశంలోనే ఏ నగరానికి ఈ వ్యవస్థ ఉండదన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీని కలుపుతూ రోడ్లు వేయడం, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని కలుపుతూ బందర్ పోర్టు వరకు గ్రీన్‌ఫీల్డు రోడ్డుకు కేంద్ర మంత్రి అంగీకరించారన్నారు. ఇక్కడ నుంచే బెంగళూరుకు కూడా ఈ రోడ్డు అనుసంధానం కానుందన్నారు. హైదరాబాద్ ఓల్డ్‌సిటీ కాదు ఒరిజినల్ సిటీ అనే తీరుగా దీనిని అద్భుతంగా అభివృద్ధి చేస్తామని సీఎం ప్రకటించిన మరుసటి రోజే భవిష్యత్తు నగరానికి శంకుస్థాపన చేసే కార్యక్రమం చేపట్టారన్నారు. 436 ఏళ్ల క్రితం కులీకుతుబ్‌షాహీల కాలంలో మూసీకి దక్షిణ భాగంలో పునాదులు వేసుకున్న హైదరాబాద్.. సుసంపన్నమైన నగరంగా ప్రపంచంలో స్థానం దక్కించుకుందని, అలాగే సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఫ్యూచర్ సిటీ గొప్ప నగరంగా రూపుదిద్దుకోనుందన్నారు. ఈ సిటీ నిర్మాణంలో పరిసర ప్రాంత ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.

రోల్ మోడల్‌గా నిలిచేలా..

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రపంచంలో అభివృద్ధి చెందిన ఇతర నగరాలకు రోల్ మోడల్‌గా భారత్ ఫ్యూచర్‌సిటీని అభివృద్ధి కానుందన్నారు. వాణిజ్య, వ్యాపారానికి ప్రోత్సాహం ఇచ్చేలా ఔటర్ రింగు రోడ్డు నుంచి ట్రిపుల్‌ఆర్ వరకు గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. పచ్చదనంతో కాలుష్యం లేకుండా నెట్ జీరో కార్బన్ సిటీగా ఇది రూపుదిద్దుకోనుందని ఆయన చెప్పారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఐటీ, పరిశ్రమల జోన్లు, స్పోర్ట్స్ సిటీ లాంటివి ఇక్కడ రానున్నాయన్నారు. రేపటి తరాల కోసం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వంతో కలిసి నడవాలని, అందరూ ఆశీర్వదించాలని శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శి మాణిక్యరావు, టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, ఎమ్మెల్సీలు దయానంద్, బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్‌లు మల్‌రెడ్డి రాంరెడ్డి, చల్లా నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ఫ్యూచర్ సిటీ అథారిటీ కమిషనర్ శశాంక, కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, చంద్రారెడ్డి, ఆర్డీవోలు జగదీశ్వర్‌రెడ్డి, అనంతరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఎస్.వెంకట్ రాంరెడ్డి గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, స్థానిక నాయకులు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం ఏఎంసీ చైర్మన్ ఎస్.కృష్ణానాయక్, ఏనుగు శ్రావణి, గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, సరికొండ మల్లేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, సురేందర్, ఎండీ అఫ్జల్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన నాయకులు, స్థానికులు

సైడ్‌లైన్స్

- ఉదయం 10:20నిమిషాలకు ఫ్యూచర్‌సిటీ అథారిటీ చైర్మన్ శశాంక సభావేదికపైకి వచ్చారు.
- 10:48 గంటలకు కలెక్టర్ నారాయణరెడ్డి వేదికపై వచ్చారు.
- 12:30గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఎ.లక్ష్మణ్‌లు సభా ప్రాంగణానికి చేరుకున్నారు.
- 12:45గంటలకు ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయం, గ్రీన్‌ఫీల్డ్ రీజినల్ రోడ్డు పనులకు భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.
- 12:50గంటలకు మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగం ప్రారంభించారు.
- 12:59గంటలకు భట్టి విక్రమార్క ప్రసంగించారు.
- 1:09గంటల నుంచి 1:28గంటల వరకు సీఎం రేవంత్‌రెడ్డి సభావేదికపై ప్రసంగించారు.
- మధ్యాహ్నం 1:19గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి కాన్వాయ్ సభావేదిక నుంచి హైదరాబాద్‌కు వెళ్లింది.

- కందుకూరు/మహేశ్వరం

పెన్షనర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి



పెన్షనర్ల సంఘం నూతన కార్యవర్గం

ఆమనగల్లు, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు తక్షణమే జీవోలు విడుదల చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం వెంటనే సమకూర్చాలని కోరారు. ఆమనగల్లులోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా నాయకుడు కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో పెన్షనర్ల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన కరువు భత్యాన్ని ఐదు విడతలుగా వెంటనే ప్రకటించి చెల్లించాలని కోరారు. నగదు రహిత హెల్త్‌కార్డులు, నూతన వేతన సవరణ అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు....

ఆమనగల్లు సెక్టార్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నారోజు రామనాథం, ప్రధాన కార్యదర్శిగా నల్ల జంగయ్య, ఆర్థిక కార్యదర్శిగా జిల్లెల్ల సుదర్శన్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా ఎంగిళి బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా జి.వెంకట్‌రెడ్డి, టీ.సుజాత, సంయుక్త కార్యదర్శిగా నారాయణగౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా లట్టుపల్లి హరికిషన్‌రెడ్డి, ప్రచారకార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్‌గా కసిరెడ్డి పురుషోత్తం రెడ్డి, గుర్రం భద్రయ్య, నర్సింహ్మా, విద్యాధర్, మహాలింగం, ఆంజనేయులు ఎన్నికయ్యారు.



శంకర్‌పల్లి చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేసిన భీం భరత్

స్థానిక ఎన్నికల్లో గెలుపుకోసం కృషి చేయాలి

- చేవెళ్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి భీం భరత్

శంకర్‌పల్లి, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషిచేయాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి భీం భరత్ అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం శంకర్‌పల్లి చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అఖిల భారత సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతి నెల చివరి ఆదివారం దేశ వ్యాప్తంగా జాతీయ జెండాను ఎగరవేయడం ఆనవాయితీ అని, అందులో భాగంగానే జెండాను ఆవిష్కరించామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు రమాకాంత్, కాంగ్రెస్ నాయకులు ఉదయ్‌మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శంకర్, శ్రీనాథ్‌గౌడ్, మైసయ్య, ఇంద్రారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, రమేష్, ఈశ్వర్, వెంకటయ్య, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, చెన్నయ్య ఉన్నారు.

టవర్ల పనులు నిలిపే వరకూ పోరాటం

- 21వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



భూ నిర్వాసితులకు సంఘీభావం తెలుపుతున్న మాజీ జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం హైటెన్షన్ లైన్ టవర్ల నిర్మాణ పనులు నిలిపి, అలైన్మెంట్ మార్చే వరకు పోరాటం చేస్తామని కడ్తాల హైటెన్షన్ లైన్ నిర్వాసిత రైతులు స్పష్టం చేశారు. పొలాల మీదుగా హైటెన్షన్ లైన్ వేసి తమను రోడ్డుపాలు చేయొద్దన్నారు. కడ్తాలలోని పొలాల మీదుగా ఏర్పాటు చేస్తున్న 765కేవీ విద్యుత్ లైన్ అలైన్మెంట్ మార్చాలని రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారంతో 21వ రోజుకు చేరాయి. దీక్షల్లో అంజయ్య, జయరాములు, ఎగిరిశెట్టి గాంధీ, కడారి సాకేత్, చాణక్య, సాయి, శ్రీహన్ కూర్చున్నారు. వారికి మాజీ జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, పలు పార్టీల నాయకులు, సంఘాల నేతలు సంఘీభావం తెలిపారు. బళ్లారి నుంచి మీర్ఖాన్‌పేట వరకు వేస్తున్న హైటెన్షన్ లైన్ పొలాల నుంచి వేసి రైతుల పొట్టకొట్టొద్దని అన్నారు. స్థానిక నేతలు రైతుల సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, బీసీ సంఘం మండల అధ్యక్షుడు పిప్పల్ల వెంకటేశ్, పెంటారెడ్డి, అభిషేక్‌రెడ్డి, పర్వతకుమార్ యాదవ్, రాజేందర్, వెంకట్రాములుగౌడ్ పాల్గొన్నారు.

ఓటు చోరీతోనే బీజేపీకి అధికారం

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



సుల్తాన్‌పూర్‌లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, సెప్టెంబరు28(ఆంధ్రజ్యోతి): ఓటు చోరీతోనే బీజేపీకి మూడోసారి అధికారం దక్కిందని పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. 'ఓట్ చోర్.. గద్దె చోడ్' నినాదంతో కాంగ్రెస్ చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా ఆదివారం పరిగి పట్టణ పరిధి కాలనీల్లో ప్రజల సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓటు చోరీపై అంశంపై క్షేత్రస్థాయిలో వివరిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పార్టీ విధానాలను వివరించాలని సూచించారు. పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమానికి మనందరం మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాగులో అధునాతన విధానాలు అవలంబించాలి

పంటల సాగులో రైతులు అధునాతన విధానాలను అవలంబించాలని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగిలో ఆత్మ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం ఆత్మ కమిటీ పనిచేస్తుందన్నారు. ఆత్మ కమిటీల్లో జిల్లాలో పరిగి కమిటీ ఫస్ట్ అని తెలిపారు. వ్యవసాయ యంత్ర పరికారాలను రాయితీపై అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పరశురాంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్, డీఏవో రాజరత్నం, ఏడీఏ లక్ష్మీకుమారి, ఏవో రజిత పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సుల్తాన్‌పూర్‌లో నిర్మించిన ఇందిరమ్మ ఇంటినా ఆయన ప్రారంభించారు. అర్హులందరికీ ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. ఇల్లు రానివారు ఉంటే తమను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె.హనుమంత్, కృష్ణ, డాక్టర్ కొమిరె రాంచంద్రయ్య, అక్బర్‌సేట్, తావుర్యా, రమేశ్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, రహీ పాల్గొన్నారు.



ఓట్ చోరీపై సంతకాల సేకరణలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

దోమ: అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. దోమ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. బొంపల్లిలో సీసీ రోడ్లు, బోరును ప్రారంభించారు. బాసుపల్లి, గొడుగోనిపల్లి, దోర్నాల్‌పల్లి, మైలారంలలో సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామాలు, తండాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ యాదవ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాములు, అనంతయ్య, రాఘవేందర్‌రెడ్డి, శాంతకుమార్, అంతిరెడ్డి, శ్రీనివాస్, సురేశ్, యాదయ్యగౌడ్, చంద్రశేఖర్ ఉన్నారు. అలాగే కొండాయపల్లిలో అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అపురూపం.. అమ్మ రూపం



శంషాబాద్ రూరల్ : సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో విద్యాలక్ష్మి అలంకరణలో అమ్మవారు

దేవీ శరన్నవరాత్రోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మండపాల్లో పూజలు, హోమాలు, కుంకుమార్చన, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆదివారం ఏడో రోజు దుర్గాదేవి వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రజాప్రతినిధులు, నాయకులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.



నందిగామ : శివాజీ యూత్ ఆధ్వర్యంలో.. పూజలో ఎమ్మెల్యే శంకర్



మంచాల : ఆరుట్లలో శ్రీ సాయి మేస్త్రీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమార్చన..



కడ్తాల్ : మైసిగండి వద్ద పూజల్లో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ



కేశంపేట : సరస్వతీమాత అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారి వద్ద పూజల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి



కడ్తాల్ : మైసిగండి శివ,రామాలయ ఆవరణలో చండీహోమం నిర్వహిస్తున్న వేదపండితుడు మురళీధర్‌శర్మ



చేవెళ్ల : రచ్చబండ దుర్గమాత మండపం వద్ద సంస్కృతి పాఠశాల విద్యార్థులతో నిర్వాహకులు

ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

కడ్తాల్/చేవెళ్ల/షాద్‌నగర్ అర్బన్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): కడ్తాల మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయన సేవలను నాయకులు కొనియాడారు. అంజయ్య, మహేందర్, మహేశ్, కుమార్ తదితరులు ఉన్నారు. కాగా, భగత్‌సింగ్ గొప్పయోధుడు అని బీజేపీ చేవెళ్ల మండలాధ్యక్షుడు అనంత్‌రెడ్డి అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, నాయకులు శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి, సాయి, కృష్ణ, శేఖర్‌రెడ్డి, గ్రామస్తులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో వీరోచితంగా పోరాటం చేసి, వీరమరణం పొందిన భగత్‌సింగ్ దేశభక్తికి నిలువెత్తు నిదర్శనంగా, నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని ఉపాధ్యాయ, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. షాద్‌నగర్‌లోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశం కోసం పోరాడిన తీరును గుర్తుచేశారు. యూటీఎఫ్ నాయకులు నర్సింహులు, జి.శివారెడ్డి, బిజిలి సత్యం, ఎల్.బాలయ్య, రాములు, పి.శేఖర్ గౌడ్, కృష్ణ, జేఏసీ నాయకులు యం.జనార్దన్, తిరుమలయ్య, టీజీ శ్రీనివాస్, కె. రవీంద్రనాథ్, నర్సింహులు, నక్క బాల్‌రాజ్, ఈశ్వర్‌నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్ అర్బన్ : భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు



చేవెళ్ల : భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



కడ్తాల్ : భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

గుర్రం జాషువాకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

మంచాల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలను మంచాల మండల పరిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నాయకులు ఆరుట్ల బస్టాండ్ చౌరస్తాలో జాషువా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కంబాలపల్లి భాస్కర్, చీరాల రమేష్, మురళి, మాడ్గుల కృష్ణ, చంద్రయ్య, పరమేష్, జానీపాషా, రాము, చిందం జంగయ్య, రైనా, శ్రీశైలం, దాసు, మల్లేష్, శంకరయ్య, కోరె శ్రీను, సైదులు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సింగిల్ విండో సర్వసభ్య సమావేశం

షాద్‌నగర్ అర్బన్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశం నేడు(సోమవారం) ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు ఆ సంఘం చైర్మన్ డి.బక్కన్నయాదవ్ ప్రకటనలో తెలిపా రు. కేశంపేటం రోడ్డులో గల సంఘం కార్యాలయంలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి సింగిల్ విండో సభ్యులు, సంఘం సభ్యులైన రైతులు విధిగా హాజరుకావాలని ఈ సందర్భంగా బక్కన్న కోరారు.

స్థలం నాదంటూ బతుకమ్మ ఘాట్ ధ్వంసం

● నిందితుడిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల ఆందోళన



రోడ్డుపై ఆందోళనకు దిగిన గ్రామస్తులు

మాడ్గుల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని అవురుపల్లి గ్రామం నడిబొడ్డున ఉన్న బతుకమ్మ ఘాట్‌ను అదే గ్రామానికి చెందిన గౌని నర్సింహ ధ్వంసం చేశాడని ఆదివారం గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఘాట్ వద్ద ప్రతీయేటా మహిళలు బతుకమ్మ ఆడుకుంటారని, ఆ స్థలం గ్రామకంఠంలో ఉందని తెలిపారు. అయితే, నర్సింహ బతుకమ్మ ఘాట్ స్థలం తనదేనంటూ.. బతుకమ్మ ఆడే దిమ్మను ధ్వంసం చేసి.. అక్కడ ఉన్న మర్రిచెట్టును జేసీబీతో పెకిలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రోడ్డుపై బైటాయించి ఆందోళనకు దిగారు. గతంలో ఆ స్థలం వివాదంలో గొడవలు జరిగాయని, కోర్టులో కేసు ఉండగానే మళ్లీ గొడవకు దారితీశాడని తెలిపారు. ఓ పత్రిక అండతో నర్సింహ దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. ఈమేరకు అతడిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామ నాయకులు వెంకటేశ్వర్‌రావు, యాదయ్య, తదితరులున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

కారు, బైక్ ఢీకొన్న ఘటనలో యువకుడు..

ఆమనగల్లు, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం చెందారు. కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన ఆదివారం సాయంత్రం ఆమనగల్లు పట్టణ శివారు హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై జరిగింది. ఎస్సై బి.వెంకటేశ్ తెలిపిన వివరాల మేరకు.. ఆమనగల్లు మడంలం పోలెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పావర్లబోడు తండాకు చెందిన కేతావత్ వినోద్‌నాయక్ (28) వ్యక్తిగత పని నిమిత్తం ద్విచక్రవాహనంపై ఆమనగల్లుకు వస్తున్నాడు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి కల్వకుర్తి రహదారిలో గల పాల కేంద్రం వద్ద హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై బైక్‌ను కారు ఢీకొట్టింది. కేతావత్ వినోద్‌నాయక్ అక్కడికక్కడే మృతిచెందాడు. ముఖ్యమంత్రి సొంత గ్రామం కొండారెడ్డిపల్లి పర్యటనకు వెళ్లి అదే సమయంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, అచ్చంపేట్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరై హైదరాబాద్‌కు వెళ్తున్న కేటీఆర్‌లు ప్రమాదస్థలం వద్ద ఆగి ఎస్సై వెంకటేశ్‌తో ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పండగ సమయాల్లో ద్విచక్రవాహనదారులు, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి, సురక్షితంగా గమ్య స్థానాలకు చేరాలని సూచించారు. ఈమేరకు మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. కాగా, సంఘటన స్థలంలో మృతుడి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడంతో ఎస్సై వారిని సముదాయించారు.

కారు అదుపు తప్పి బోల్తాపడి వ్యక్తి..

శంషాబాద్ రూరల్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): కారు అదుపుతప్పి బోల్తాపడటంతో వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ప్రకాశం జిల్లాకు చెందిన అశోక్ కుమార్(35) అతడి తమ్ముడు ఉదయ్‌భాస్కర్‌రెడ్డి తన సొంత ఊరి నుంచి కారులో శనివారం రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరారు. మార్గమధ్యలో తొండుపల్లి వద్ద కారు అదుపుతప్పి బోల్తాపడింది. దాంతో అశోక్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా ఉదయ్‌భాస్కర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన వాహనదారులు డయల్ 100కు కాల్‌చేయగా పోలీసులు వచ్చి మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. మృతుడు, గాయపడ్డ వ్యక్తి ఉదయ్ ఇద్దరూ ఐటీ ఉద్యోగులని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను బొలెరో వాహనం ఢీకొట్టడంతో మరొకరు..

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): గ్రీన్‌ఫార్మా పోలీస్ స్టేషన్ పరిధి బేగరికంచె వద్ద ఆదివారం రాత్రి బొలెరో వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో ఒకరు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. సీఐ సత్యనారాయణ కథనం మేరకు.. బేగరికంచె గ్రామానికి చెందిన డిల్లి రామచంద్రి(55) రాత్రి 7.15 గంటల ప్రాంతంలో బైక్‌పై మీర్‌ఖాన్‌పేట్ నుంచి బేగరికంచెకు వస్తుండగా పెద్దమ్మగుడి వద్ద ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బీసీ రిజర్వేషన్లపై రెడ్డి జాగృతి కుట్ర



షాద్‌నగర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీసీ, జేఏసీ నాయకులు

షాద్‌నగర్ అర్బన్/షాబాద్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసి రిజర్వేషన్లు అమలు కాకుండా రెడ్డి జాగృతి సంస్థ కుట్ర చేస్తున్నదని ఆరోపిస్తూ ఆదివారం బీసీ, జేఏసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. షాద్‌నగర్ చౌరస్తాలో ప్లకార్డులు పట్టుకుని, కోర్టులో వేసిన కేసును ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి, ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో బీసీసేన నాయకులు, టీజేఏసీ నాయకులు కత్తి చంద్రశేఖరప్ప, వెంకటేష్, శంకర్, శేఖర్‌గౌడ్, కృష్ణ, సత్యం, టీజీ శ్రీనివాస్, రవీంద్రనాథ్, అర్జునప్ప, తిరుమలయ్య, కరుణాకర్, నర్సింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే చూస్తూ ఊరుకోమని బీసీ సేన మండలాధ్యక్షుడు దయాకర్‌చారి అన్నారు. షాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ దేశానికి స్వా తంత్ర్యం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్నా బీసీలు రాజ్యాధికారానికి దూరంగా ఉండడానికి కారణం వారిలో చైతన్యం లేకపోవడం కారణమని, అగ్ర వర్ణాల ఆధిపత్యం మరో కారణమన్నారు.

శాఖాహారంతో ఆరోగ్యవంత జీవితం

చేవెళ్ల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): శాఖాహారం అలవాటు చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మిద్దామని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో కేజీఆర్ గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. అంతకుముందు పట్టణ కేంద్రంలోని హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై అహింసా మెగా శాఖాహర ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖాహారం అనేది ఆరోగ్యానికి, ఆధ్యాత్మికతకు, ప్రకృతికి మిత్రం అని చెప్పారు. శాఖాహార అలవాటుతో శరీరానికి ఆరోగ్యం, మనస్సుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి, పిరమిడ్ సొసైటీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నడిమోళ్ల శంకర్, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బండారు శైలజా ఆగిరెడ్డి, నడిమోళ్ల లావణ్య శంకర్, భీమయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సున్నపు వసంతం, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పి.ప్రభాకర్, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ సభ్యులు, మహిళలు, ప్రజలు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

హిందువులందరూ సంఘటితం కావాలి



షాద్‌నగర్ అర్బన్ : మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

షాద్‌నగర్ అర్బన్/ఆమనగల్లు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం హిందువులందరూ సంఘటితం కావాలని ఆర్‌ఎస్‌ఎస్ పాలమూరు విభాగ్ సంఘచాలక్ మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం షాద్‌నగర్ ఠాగూర్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో విజయ దశమి ఉత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మోహన్‌రెడ్డి మాట్లాడుతూ హిందూ సమాజ ఐక్యత కోసం డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గేవార్ 1925లో నాగపూర్ కేంద్రంగా ఆర్‌ఎస్‌ఎస్‌ను స్థాపించారని గుర్తుచేశారు. వంద సంవత్సరాల నుంచి దేశం కోసం, హిందువుల ఐక్యత కోసం ఆర్‌ఎస్‌ఎస్ శ్రమిస్తూనే ఉందని తెలిపారు. హిందువుల ఐక్యతను దెబ్బతీసి, భారతీయ సంస్కృతి, సంప్రదాయలను విచ్ఛిన్నం చేయడానికి కొన్ని దుష్టశక్తులు కుట్రలు చేస్తూ, హిందూవులను కులాలవారిగా విడదీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఠాగూర్ పాఠశాల కరస్పాండెంట్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ శేరి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేశం కోసం, ధర్మం కోసం ఆర్‌ఎస్‌ఎస్ పనిచేస్తుందని ఆర్‌ఎస్‌ఎస్ విభాగ ధర్మ జాగరణ ప్రముఖ్ లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమన్నారు. ఆమనగల్లు పట్టణంలోని అరబిందో ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీకాంత్ రెడ్డి, ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బీచ్యనాయక్, బావండ్ల అంజయ్య, సుక్క ఆనంద్, దొంతు విశ్వనాథం, తిరుపతయ్య, మనోహర్, భాస్కరాచారి, మధు, నర్సింహ, గణేశ్, తదితరులు న్నారు.

అలైన్‌మెంట్ మార్పు కోసం న్యాయ పోరాటం

(ఐదో పేజీ తరువాయి)

సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనుల పేరిట రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద రైతుల భూములు లాక్కొంటూ వేదనకు గురి చేస్తుందని మండిపడ్డారు. రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్ ఫీల్డ్ రోడ్డు, హైటెన్షన్ లైన్ భూ నిర్వాసితులకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. హైటెన్షన్ లైన్ ఏర్పాటుకు సంబంధించిన పూర్తి వివరాలు తీసుకొని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో కలిసి రైతులు తెలంగాణ భవన్‌కు రావాలని ఆయన సూచించారు. రైతులకు న్యాయం జరిగేలా చట్ట ప్రకారం పోరాడుతామని కేటీఆర్ పేర్కొన్నారు. సొంత ఆస్తులు పెంచుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరించారు. సోదరులు, అనుయాయులకు ప్రజా సంపదను దోచి పెట్టేందుకు ట్రిపుల్‌ఆర్, గ్రీన్‌ఫీల్డ్ రోడ్ల నిర్మాణాల అలైన్‌మెంట్లను మార్పు చేస్తున్నారని ఆరోపించారు. న్యాయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ, సీఎం రేవంత్ అక్రమాలు అడ్డుకుంటామని తెలిపారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా నిర్ణయాలు తీసుకున్నామని, కేసీఆర్ ప్రతీఒక్కరికి మేలు జరిగేలా చూశారని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత ప్రాంతమైన కల్వకుర్తిలోనే ఇన్ని సమస్యలు ఉంటే రాష్ట్రం పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్, నాయకులు కడారి రామకృష్ణ, లచ్చిరామ్‌నాయక్, జోగు వీరయ్య, మహేశ్, పెంటారెడ్డి, రమేశ్, రాములు, నర్సింహ్మా, పిప్పళ్ల వెంకటేశ్, గంప శ్రీను, వెంకటయ్య, అంజి, పంతూ, శ్రీను, లాయక్‌అలీ, రమేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జనగర్జన సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు



ఆమనగల్లు : ర్యాలీని ప్రారంభిస్తున్న అర్జున్‌రావు

ఆమనగల్లు/కేశంపేట, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): అచ్చంపేటలో నిర్వహించిన బీఆర్‌ఎస్ జనగర్జన సభకు ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మిషన్ భగీరథ మాజీ వైస్‌చైర్మన్, మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులను పెద్ద ఎత్తున జనసమీకరణ చేశారు. కడ్తాల భారీ వాహనాల కాన్వాయ్ తో నేతలు అచ్చంపేటకు తరలివెళ్లారు. ఆమనగల్లులో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు, పత్యనాయక్, తలకొండపల్లిలో మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, కడ్తాలలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కంబాల పరమేశ్, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్‌లు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు గంప వెంకటేశ్, గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, లాయక్‌అలీ, సురేందర్ రెడ్డి, ఖలీల్, తదితరులు ఉన్నారు. అచ్చంపేటల సభకు కేశంపేటకు చెందిన పార్టీ శ్రేణులు సీనియర్ నాయకుడు వై.రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో తరలివెళ్లాయి. మురళీధర్‌రెడ్డి, బుర్రి భూపాల్‌రెడ్డి, జమాల్‌ఖాన్, నవీన్ కుమార్, మల్లేష్ యాదవ్, తలసాని వెంకట్ రెడ్డి, కానం ప్రేమ్ కుమార్ గౌడ్, దశరథ్ తరలివెళ్లిన వారిలో ఉన్నారు.



తలకొండపల్లి : సభకు తరలిన ఉప్పల వెంకటేశ్, శ్రీనివాస్ యాదవ్, నాయకులు



కేశంపేట : సభకు తరలివెళ్తున్న నాయకులు

నకిలీ పత్రాలు సృష్టించి ఇళ్ల కూల్చివేత

● ఆరుగురి అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

ఆదిభట్ల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): నకిలీ పత్రాలు సృష్టించి తొమ్మిది ఇళ్లను కూల్చిన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ఆదిభట్ల పోలీసుస్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై నోయెల్ రాజ్ కథనం మేరకు.. తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని రాగన్నగూడ సర్వేనంబర్ 338లో 140, 143, 163, 164, 165, 166 ఆరు ప్లాట్లు కొనుగోలు చేసినట్లు ఇదే మున్సిపల్‌కు చెందిన నేనావత్ అశోక్ కుమార్, రత్లవత్ రవి అనే ఇద్దరు వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టంచారు. కాగా, అప్పటికే ఈ ప్లాట్లను తొమ్మిది కుటుంబాలకు చెందినవారు కొనుగోలు చేసి ఇళ్ల నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. అయితే, మొదట కొనుగోలు చేసిన వారి ఇళ్లను కూల్చాలని అశోక్, రవి పథకం పన్నారు. ఇళ్లను కూల్చడానికి అండగా స్థానిక నాయకులు గుర్రం జైపాల్‌రెడ్డి, కర్ర గోవర్ధన్‌రెడ్డిల సహాయం తీసుకొని ముందస్తు ప్రణాళికలో భాగంగా తొమ్మిది కుటుంబాలను అక్కడి నుంచి వెళ్లగొట్టి నాలుగు జేసీబీలతో ఇళ్లను నేలమట్టం చేశారు. నిందితులపై బాధితురాలు సరస్వతి మరికొందరు ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేసి ఇళ్లను కూల్చిన నిందితులపై కేసు నమోదు చేశామన్నారు. ఇద్దరు నిందితులతో పాటు వరికుప్పల స్వామి, మర్ల జంగయ్య, కడారి నరేష్, దేరంగుల రామకృష్ణను రిమాండ్‌కు తరలించారు. గుర్రం జైపాల్‌రెడ్డి, కర్ర గోవర్ధన్‌రెడ్డి పరారీలో ఉన్నారు.

'మన్‌కీ బాత్' వీక్షించిన నాయకులు

ఆమనగల్లు/చేవెళ్ల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): మన్‌కీ బాత్ కార్యక్రమం వీక్షణకు ఆమనగల్లు పట్టణంలో ఆదివారం బీజేపీ నాయకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు. మాజీ జడ్పీటీసీ హరిప్రసాద్, లక్ష్మణ్, రవిరాథోడ్, కృష్ణయాదవ్, తదితరులు పాల్గొన్నారు. మన్‌కీ బాత్ 126వ ఎపిసోడ్‌ను బీజేపీ చేవెళ్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు తిలకించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు అనంతరెడ్డి, నాయకులు డాక్టర్ వైభవ్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, నాయకులు కృష్ణగౌడ్, అభిలాష్‌రెడ్డి, వెంకటేశ్, అశోక్, జయసింహారెడ్డి, మత్స్యేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు కార్యక్రమాన్ని వీక్షించారు.

కొండారెడ్డిపల్లిలో ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు

కేశంపేట, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): పల్లె బ్రదర్స్(పల్లె ఆనంద్ కుమార్, పల్లె బాలీశ్వర్)లు తమ ఉదారతను మరోసారి చాటుకున్నారు. రాత్రి వేళలో తమ గ్రామంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి ఎల్ఈడీ లైట్లు వేయించారు. కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో పల్లె బ్రదర్స్ తమ సొంత డబ్బుతో గాంధీ, అంబేడ్కర్ కూడలిలో శనివారం రాత్రి ఎల్ఈడీ లైట్లు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు లైట్లు వేయించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా, గత కొన్ని రోజులుగా రాత్రి సమయాల్లో లైట్లు లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు పల్లె బ్రదర్స్‌కు చెప్పడంతో వెంటనే వారు స్పందించి లైట్లు వేయించారని తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం పల్లెబ్రదర్స్ చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.